రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 284 సోమవారం 27-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం






### -అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

అమరావతి ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుపాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 28వ తేదీ ఉదయానికి వాయుగుండం తీవ్రమైన తుపానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం

## బీఆర్ఎస్‌కు మళ్లీ గుర్తుల గుబులు




### -రోడ్ రోలర్, చపాతి మేకర్ భయం

హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల విత్‌డ్రా ముగిసిన అనంతరం బరిలో నిలిచిన 58 మంది అభ్యర్థులకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తాజాగా ఎన్నికల గుర్తులను కేటాయించింది. దీంతో అభ్యర్థులంతా తమ ప్రచారాన్ని వేగవంతం చేసే ప్రయత్నాల్లో మునిగితేలుతున్నారు. అయితే ఈసీ కేటాయించిన గుర్తులు ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో, ముఖ్యంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తమ సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్‌కు గతంలో మాదిరిగానే ఈ ఉప ఎన్నికలోనూ గుర్తుల టెన్షన్ తప్పేలా లేదు. బీఆర్ఎస్ ఎన్నికల గుర్తు అయిన

మిగతా 2లో


# ఉద్యమాల ద్వారానే లంబాడాలు

# ఎస్టీ జాబితా నుండి తొలిగిస్తాం..

**లంబాడాలు తమ ఓటు బ్యాంకు ద్వారా ప్రభావితం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డుకుంటూ లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరడానికి ఉన్న అర్హతలను సుప్రీంకోర్టుకు వాస్తవ నివేదికలు సమర్పించకుండా, అడ్డుకున్నాయని, సుప్రీంకోర్టు ఇచ్చిన సమయం కూడా ముగిసిందని, కేంద్ర రాష్ట్రాలపై పెట్టుకున్న ఆశలు కూడా అడి ఆశలు అయ్యాయని, ఇక ఉన్నది ఒకే ఒక మార్గం అన్నారు. అది పోరాటాలు ఉద్యమాల ద్వారానే తప్ప మనకు ఇంకో అవకాశం లేదు అన్నారు. మేడరం జాతర తర్వాత లంబాడాలను ఎవ్వడు కాపాడ లేడు అని ఆదివాసీ జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ అన్నారు.. మహారాష్ట్ర చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి రావడానికి ఆదివాసీలే కారణం అని కేంద్ర ప్రభుత్వంలో 38 మంది ఎంపీలు ఆదివాసీలు అనేది ప్రధానమంత్రి మోడీ గుర్తుంచుకోవాలని అన్నారు**

- కేంద్ర రాష్ట్ర ప్రభత్వాలు సుప్రీం కోర్టు కు నివేదికలు పంపిస్తారనుకున్న ఆశ అడి ఆశగానే మిగిలింది
- ఆదివాసి ప్రజాప్రతినిధుల్లారా కండ్లు తెరువండి, లేకుంటే భవిష్యత్ పరిణామాలకు బాధ్యత వహిస్తారు.కబర్దార్!మీ రాజకీయభవిష్యత్తు ప్రశ్నర్ధకం కాక ముందే ఉద్యమంలో చేరండి
- జాతి ప్రత్యక్షంగా ఆదివాసీ ప్రజాప్రతినిధుల స్వార్ధ, సంకుచిత ప్రవర్తనను గమనిస్తుంది..జాగ్రత్త
- చత్తీస్గడ్ మహారాష్ట్ర ఒరిస్సా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి రావడానికి ఆదివాసీలు కాదా?
- బిజెపి ప్రభుత్వంలో 38 మంది ఆదివాసి ఎంపీలు ఉన్నారనేది ప్రధాని మోడీ తెలుసుకోవాలి
- ఆదివాసి9 తెగల సమన్వయకర్త ఆదివాసి జేపీసీ చైర్మన్ చుంచు రామకృష్ణ



## కొమరం భీమ్ తరతరాలకు స్పూర్తి

### -మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రోజున తన నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్"లో "జల్, జంగల్, జమీన్ హమారా" నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్‌కు మోదీ ఈ సందర్భంగా నివాళులర్పించారు. భీమ్ ధైర్యం, త్యాగం గురించి ప్రస్తావించిన మోదీ, ఆయన లక్షలాది మంది హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. అలాగే, కొమరం భీమ్ కథ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని కూడా ప్రధాని మోదీ చెప్పారు."ఇప్పుడు నేను మిమ్మల్ని గతస్మృతిలోకి తీసుకెళ్తాను. 20వ శతాబ్దం ప్రారంభంలో ఊహించుకోండి! ఆ సమయంలో స్వేచ్ఛకు ఎక్కడా ఆవకాశం లేదు. బ్రిటిష్ వారు భారతదేశం అంతటా దోపిడీ చేస్తూ అన్ని హద్దులను దాటేశారు. ఆ కాలంలో హైదరాబాద్‌లో దేశభక్తిగల ప్రజలపై అణచివేత మరింత భయంకరమైనదిగా ఉండేంది. వారు క్రూరమైన, కనికరం లేని నిజాం దురాగతాలను కూడా భరించవలసి వచ్చింది. అప్పుడు పేదలు, అణగారిన, గిరిజన వర్గాలపై జరిగిన దారుణాలకు అవధులు లేవు. వారి భూములను లాక్కున్నారు భారీ పన్నులు కూడా విధించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినవారి చేతులు కూడా

మిగతా 2లో




## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం

### -సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల

## కవిత పాదయాత్ర వెనుక బిగ్ రీజన్.?



దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సోమవారం 27 అక్టోబర్2025

# రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

కీలక మలుపుగా మారటం ఖాయంగా కనిపిస్తోంది. ఉప ఎన్నికలో గెలుపు ద్వారా తన ప్రభుత్వం పైన ఉన్న సానుకూలతను భవిష్యత్ సమీకరణాలకు పునాదిగా మలచుకోవాలని రేవంత్ భావిస్తున్నారు. ఇందు కోసం ప్రతీ డివిజన్ కు మంత్రులను బాధ్యులను చేసారు. పలువురు నేతలను మొహరించారు. తాను స్వయంగా ప్రచార బరిలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. అటు కేసీఆర్ ఇప్పటికే జూబ్లీహిల్స్ లో సునీత గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మెజార్టీ లెక్కలు చెబుతున్నారు. కేటీఆర్ - హరీష్ కు జూబ్లీహిల్స్ లో ప్రచారం ఎన్నికల మేనేజ్ మెంట్ బాధ్యతలు అప్పగించారు. బీజేపీ నుంచి ముఖ్య నేతలు ప్రచారంలోకి దిగారు.కాగా, ఇక్కడ స్థానిక అంశాలు - సామాజిక సమీకరణాలే కేంద్రంగా ఎన్నిక జరుగుతున్నట్లు స్పష్టం గా కనిపిస్తోంది. బీఆర్ఎస్ సెంటిమెంట్ ప్రభుత్వ వ్యతిరేకత పైనే ఆశలు పెట్టుకుంది. కాంగ్రెస్ స్థానికంగా సామాజిక సమీకరణాలు ఎంఐఎం పరోక్ష సహకారంతో పెద్ద సంఖ్యలో ఉన్న మైనార్టీ ఓటింగ్ తమకు కలిసి వస్తుందని భావిస్తోంది. అయితే పార్లమెంట్ ఎన్నికల తరహాలోనే ఇక్కడా తమకు అనూహ్య ఫలితం వస్తుందని బీజేపీ నేతలు చెబుతున్నారు. అయితే ఇక్కడ తాజాగా వస్తున్న సర్వే నివేదికలు మాత్రం ఫలితం ఏ ఒక్క పార్టీకి పూర్తి స్థాయిలో అనుకూలంగా లేదని తేల్చి చెబుతున్నాయి. నువ్వా నేనా అన్నట్లుగా కాంగ్రెస్ - బీఆర్ఎస్ మధ్య ఉన్నట్లుగా సర్వే లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, ఈ నివేదికలతో రేవంత్ వ్యూహం మార్చారు. కేసీఆర్ ఓటర్లను ఆకట్టుకోవటానికి ఫార్ములా మార్చు చేస్తున్నారు. చివరి వారంలో చోటు చేసుకునే సమీకరణాలే ఇక్కడ ఏ పార్టీకి అయినా విజయానికి దోహదం చేసే అవకాశం ఉందని సర్వే రిపోర్టులు తేల్చి చెబుతున్నాయి. దీంతో జూబ్లీహిల్స్ కేంద్రంగా చోటు చేసుకునే పరిణామాల పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి

నరికివేయబడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
అప్పుడు యువకుడిగా ఉన్న కొమురం భీమ్ ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. "అటువంటి క్లిష్ట సమయాల్లో, సుమారు 20 సంవత్సరాల వయస్సు గల యువకుడు ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడ్డాడు. ఈ రోజు నేను ఆ యువకుడి గురించి ఒక ప్రత్యేక కారణం కోసం చర్చిస్తున్నాను. అతని పేరును వెల్లడించే ముందు అతని ధైర్యం గురించి నేను మీకు చెబుతాను.
నిజాంకు వ్యతిరేకంగా ఒక మాట మాట్లాడటం కూడా నేరం అయిన ఆ కాలంలో ఆ యువకుడు సిద్దిఖీ అనే నిజాం అధికారిని బహిరంగంగా సవాలు చేశారు. రైతుల పంటలను జప్తు చేయడానికి సిద్దిఖీని నిజాం పంపాడు. కానీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిద్ధిఖీని ఆ యువకుడు చంపారు. అనంతరం అరెస్టును కాకుండా విజయవంతంగా తప్పించుకోగలిగారు. నిజాం నిరంకుశ పోలీసుల నుంచి తప్పించుకుని, ఆ యువకుడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అస్సాంకు చేరుకున్నారు.
నేను చెబుతున్న ఆ గొప్ప వ్యక్తి కొమరం భీమ్. ఆయన జయంతి అక్టోబర్ 22న జరిగింది. కొమరం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. ఆయన కేవలం 40 సంవత్సరాలు మాత్రమే జీవించారు, కానీ ఆయన జీవితకాలంలో లెక్కలేనన్ని మంది ప్రజల హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో ఆయన కొత్త బలాన్ని నింపారు. ఆయన వ్యూహాత్మక నైపుణ్యాలకు కూడా ప్రసిద్ధి చెందారు. నిజాం పాలనకు ఆయన పెద్ద సవాలుగా మారారు. 1940లో నిజాం మనుషుల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. ఆయన గురించి వీలైనంత ఎక్కువ నేర్చుకోవడానికి యువత ప్రయత్నించాలని నేను కోరుతున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# మొంథా తుపాన్.. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం

జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సోషల్ మీడియాను వాడుకోవాలి**

మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుపాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం వేగంగా చేరవేయాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

**రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు**

తీర జిల్లాలలో ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి.. తుపాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగవద్దు**రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు.

తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎమర్జెన్సీ వాహనాలు సిద్ధం**

తుపాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

**సముద్రంలోని పడవలను వెనక్కి పిలిపించాలి**

పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుపాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని.. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# ఈ ఉప ఎన్నికతో బీఆర్ఎస్ రాజకీయ సమాధి తప్పదు

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని ఆరోపించారు. "బీఆర్ఎస్ పాలన అంటేనే అవినీతి, అణచివేత. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను పూర్తిగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని ఒక 'మినీ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని తుమ్మల ప్రశంసించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి" అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో**
**కాంగ్రెస్ గెలుపుపై మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా**

ఢిల్లీ పర్యటనలో ఉన్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలపై ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని నమ్మకం ఉందన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 46 వేల మంది చిన్నారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పార్టీలో మంత్రుల మధ్య విభేదాలపై వస్తున్న వార్తలను ప్రస్తావిస్తూ, అది ముగిసిన అధ్యాయమని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పార్టీ అధిష్టానం నిశితంగా గమనిస్తోంది. కొందరు ఎమ్మెల్యేలకు డీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ముఖ్యంగా మొదట్నుంచీ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కుటుంబాలకు తగిన అవకాశాలు వస్తాయి. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేదు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకు మాత్రమే ఉండాలని, ఆ తర్వాత కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడాలి.

# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం

న్యూఢిల్లీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# కవిత పాదయాత్ర వెనుక బిగ్ రీజన్.?

హైదరాబాద్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు తెలంగాణ జాగృతి తరఫున జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజాక్షేత్రంలోకి వెళుతున్నారు.
పాదయాత్ర ద్వారా ప్రజలకు చేరువ కావాలని ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ సమాజంలో జాగృతి తీసుకురావడంతో పాటు తెలంగాణ జాగృతి సంస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం దిశగా కవిత చేస్తున్న పాదయాత్ర వెనుక బిగ్ రీజన్, బడా ప్లాన్ ఉందని ప్రస్తుతం రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజా క్షేత్రంలో చరిష్మా కోల్పోయిన బీఆర్ఎస్**

రాజకీయాలలో కవితను తక్కువగా అంచనా వేయలేమని, కెసిఆర్ రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న కవిత రాజకీయంగా ఎదగడానికి పాదయాత్రను ఎంచుకోవడం ఒక కీలక అడుగు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో గత ఎన్నికలలో ఓటమిపాలైన బీఆర్ఎస్, ఆ తరువాత అనేక రాజకీయ పరిణామాలతో కుదేలైంది. అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్నప్పటికీ పెద్దగా ప్రజాక్షేత్రంలో మాత్రం, ప్రజా సమస్యల కోసం పోరాటం చేసే పార్టీగా పేరు తెచ్చుకోలేకపోయింది.

**తెలంగాణ జాగృతి పేరు మీద కవిత రాజకీయం**

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం కావడం, కేటీఆర్ పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్లలేకపోవడం వంటి కారణాలు తెలంగాణ సమాజంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాభవాన్ని బాగా తగ్గించాయి.
ఈ సమయంలో బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చి తెలంగాణ జాగృతి పేరు మీద రాజకీయాలు చేస్తున్న కవిత పాదయాత్ర చేసి ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని నిర్ణయించుకోవడం కీలకంగా మారింది.

**ప్రజా క్షేత్రంలో పాదయాత్ర.. జనం బాట పేరుతో కవిత**

ప్రజల సమస్యల కోసం పోరాటం చేయాలని, తెలంగాణ ప్రజలలో ప్రస్తుత పాలకుల వైఫల్యాల పైన జాగృతిని తీసుకురావాలని ప్రయత్నం చేయడం తెలంగాణ వ్యాప్తంగా ప్రజల దృష్టిని ఒక్కసారిగా కవిత పైకి మళ్ళించింది. ఇది కవిత రాజకీయ ఎదుగుదలకు ఈ పాదయాత్ర భూమిక అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

**పాదయాత్ర చేస్తే ముఖ్యమంత్రి అవుతారా? చర్చ**

ఇక ఇదే సమయంలో గతంలో పాదయాత్రలు చేసిన వారంతా ముఖ్యమంత్రులు అయ్యారు అన్న చర్చ కూడా సాగుతుంది. ఈ క్రమంలోనే కవిత కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి అన్న చందంగా పాదయాత్ర చేసి భవిష్యత్తులో ముఖ్యమంత్రి కావాలి అన్న సంకల్పంతో ఇప్పటి నుంచే వడివడిగా అడుగులు వేస్తుంది అన్న అభిప్రాయం కూడా కొందరిలో వ్యక్తమవుతుంది.

**కవిత పాదయాత్ర వెనుక బిగ్ రీజన్స్ ఇవే**

పాదయాత్ర ద్వారా ప్రజలకు తన పట్ల ఉన్న ఆదరణ ఏ విధంగా ఉందో తెలుసుకోవడం, తెలంగాణ జాగృతిని బలోపేతం చేయడం, అన్ని జిల్లాలలోనూ తనతో కలిసి వచ్చే వాళ్ళు ఎవరు అనేది అంచనా వేసుకోవడానికి కవిత ఈ పాదయాత్రను ఉపయోగిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా కేటీఆర్ కంటే వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న కవిత పాదయాత్ర ఆమెను రాజకీయంగా ఎటువైపు కి తీసుకు వెళుతుంది అనేది వేచి చూడాల్సిందే.

## బీఆర్ఎస్‌కు మళ్లీ గుర్తుల గుబులు

కారును పోలిన సింబల్స్ పలు స్వతంత్ర అభ్యర్థులకు, చిన్న పార్టీలకు కేటాయించడం ఆ పార్టీని కలవరపెడుతోంది. ముఖ్యంగా రోడ్ రోలర్, చపాతీ మేకర్ వంటి గుర్తులు తమ ఓట్లను గల్లంతు చేస్తాయనే భయం బీఆర్ఎస్ నాయకుల్లో ఉంది.
గతంలో జరిగిన చాలా ఎన్నికల్లో కారు గుర్తును పోలిన సింబల్స్ కారణంగా వృద్ధ ఓటర్లు, దృష్టిలోపం ఉన్నవారు తికమకపడి తప్పుడు గుర్తుకు ఓటు వేశారని, దానివల్ల తమకు నష్టం జరిగిందని బీఆర్ఎస్ నేతలు చాలా కాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే రోడ్ రోలర్, చపాతీ మేకర్, సోప్ బాక్స్, కెమెరా వంటి సింబల్స్‌ను రద్దు చేయాలని గతంలో ఈసీకి విజ్ఞప్తి కూడా చేశారు. కానీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాజాగా కేటాయించిన గుర్తుల్లో మళ్లీ అవే సింబల్స్ కనిపించడంతో బీఆర్ఎస్ టెన్షన్ రెట్టింపైంది. బ్యాలెట్ పేపర్‌లో గుర్తుల స్థానాలను పరిశీలిస్తే బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి (కమలం) మొదటి స్థానం, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు (హస్తం) రెండో స్థానం, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు (కారు) మూడో స్థానం కేటాయించారు. అయితే ఇదే ఈవీఎం యూనిట్‌లో కారు గుర్తుకు దగ్గరగా ఉండే ఇతర సింబల్స్ ఉన్నాయి. 5వ నంబర్‌లో సోప్ డిష్, 9వ నంబర్‌లో చపాతీ రోలర్, 13వ నంబర్‌లో రోడ్ రోలర్, 21వ నంబర్‌లో కెమెరా వంటి గుర్తులు ఉన్నాయి.
సాధారణంగా ఒక బ్యాలెట్ యూనిట్‌పై నోటాతో సహా 16 పేర్లు ఉంటాయి. అంటే, మొదటి ఈవీఎం యూనిట్‌లోనే బీఆర్ఎస్ కారు గుర్తుతో పాటు దాన్ని పోలిన గుర్తులు ఉండటం వలన ఓటర్ల గందరగోళం పెరిగే అవకాశం ఉంది. ఈ గుర్తుల గండం నుంచి బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికలో ఎలా బయటపడుతుందో అనేది ఆసక్తికరంగా మారింది.

## మనసు మార్చుకున్న వైసీపీ

అమరావతి బంగాళాఖాతంలో 'మొంథా' తుపాను కారణంగా వైసీపీ తన రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేసింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 28న తలపెట్టిన నిరసన ర్యాలీలను నవంబర్ 4వ తేదీన నిర్వహించనున్నట్లు పార్టీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలో, తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విజ్ఞప్తి చేశారు. సహాయక, పునరావాస కార్యక్రమాల్లో స్థానిక ప్రజలకు అండగా నిలవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లకు ఆయన పిలుపునిచ్చారు.
మరోవైపు, తుపాను ముంచుకొస్తున్న వేళ రైతుల సంక్షేమం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు, కర్నూలు, ఒంగోలు జిల్లాల్లో భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం నుంచి కనీస హెచ్చరికలు గానీ, నివారణ చర్యలు గానీ లేవని ఆయన విమర్శించారు. వరి నాట్లు వేసిన తర్వాత మార్కెట్‌లో తీవ్రమైన యూరియా కొరత ఏర్పడిందని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ఆకస్మిక వర్షాలకు పంట కొట్టుకుపోతుంటే రైతులు నిస్సహాయంగా చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్క నెల్లూరు జిల్లాలోనే 2 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. కర్నూలు, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో మరో లక్ష ఎకరాల పంట నీట మునిగింది. అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నారా లేదా రైతులకు జరుగుతున్న నష్టం ఆయనకు తెలుసా?" అని కాకాణి ప్రశ్నించారు.
ఇప్పటికే మామిడి, పత్తి రైతులు భారీగా నష్టపోయారని, తాజా వర్షాలతో అదనంగా మరో 50,000 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ.12,000 వరకు నష్టం వాటిల్లిందని, కృష్ణా, గోదావరి డెల్టా రైతులు తుపానుతో తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంత నష్టం జరుగుతున్నా ప్రభుత్వం నుంచి పరిహారంపై ఎలాంటి ప్రకటన లేదని మండిపడ్డారు. "చంద్రబాబుకు రైతుల గురించి తెలియదు, వ్యవసాయం అంటే విలువ లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయంపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదు" అని కాకాణి ఆరోపించారు. "జగన్ హయాంలో యూరియా కొరత అనే మాటే లేదు. కానీ నేటి టీడీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిన రైతు భరోసా కేంద్రాలను (ఆర్బీకే) ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసింది. ఇన్‌పుట్ సబ్సిడీలను విస్మరించి, వ్యవసాయ శాఖను దళారులకు అడ్డాగా మార్చేసింది" అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

## డీఎన్ఏ ఆధారంగా 8 మృతదేహాల అప్పగింత

పర్యవేక్షించారు. మరణ ధ్రువీకరణ పత్రాలను కూడా కుటుంబాలకు అందించారు. ఆ మృతదేహాలను వారి స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అంబులెన్స్‌లను అధికారులు ఏర్పాటు చేశారు.

**మరో మృతదేహం గుర్తింపు ప్రక్రియ పెండింగ్**

ప్రమాదంలో ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికుల్లో మొత్తం 19 మంది సజీవ దహనం కాగా, 18 మృతదేహాలను అప్పగించారు. మరో గుర్తు తెలియని మృతదేహం గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మరో గుర్తు తెలియని మృతదేహానికి సంబంధించి తమ తండ్రి కనిపించడం లేదంటూ చిత్తూరు నుంచి ఒక వ్యక్తి వచ్చారు. వారి నుంచి శాంపిల్స్ సేకరించి డీఎన్ఏ టెస్టుల నివేదిక ఆధారంగా మృతదేహాన్ని అప్పగిస్తామని తెలిపారు.

**బస్సు డ్రైవర్ మద్యం సేవించలేదు**

ప్రమాదానికి గల కారణాలపై నెలకొన్న అనుమానాలపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్పందించారు. ఈ ప్రమాదంపై జరిగిన విచారణలో భాగంగా వచ్చిన నివేదిక వివరాలను వెల్లడించారు. ప్రమాద సమయంలో బస్సు డ్రైవర్ మద్యం సేవించలేదని నివేదికలో తేలినట్లు స్పష్టం చేశారు. రోడ్డు మీద అదివరకే పల్సర్ బైక్ పడిపోవడం, అది గుర్తించకుండా ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లడంతో నిప్పురవ్వలు రావడం, మంటలు వ్యాపించి నిమిషాల్లో బస్సు కాలి బూడిదైందని తెలిపారు. కొందరు బస్సు అద్దాలు పగలగొట్టి కిటికీ నుంచి కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.

## మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం

హైదరాబాద్ కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర వి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. ఈ దుర్ఘటనపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు. ఈ ప్రమాదానికి కారణమైన నిర్లక్ష్యంపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసేవాళ్లు టెర్రరిస్టులేనని వ్యాఖ్యానించారు.

**ఒక్కరి నిర్లక్ష్యం 20 మంది ప్రాణాలను బలి తీసుకుంది!**

కేవలం ఒక్కరి నిర్లక్ష్యం కారణంగా ఏకంగా 20 మంది అమాయక ప్రజల ప్రాణాలు బలి కావాల్సి వచ్చిందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారితో పాటు, వారి కుటుంబాలు అనుభవిస్తున్న మానసిక క్షోభ గురించి ఆయన ప్రస్తావించారు. మద్యం మత్తులో డ్రైవ్ చేసేవాళ్లు మానవ బాంబులు అని ఘాటుగా స్పందించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి, ఇతరుల ప్రాణాలను తీసేవారిని ఉద్దేశించి సజ్జనార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మద్యం మత్తులో వాహనాలతో రోడ్డుపైకి వచ్చి అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకునే వాళ్ళు టెర్రరిస్టులు, మానవ బాంబులు కాక ఇంకేమవుతారు, చెప్పండి? అని ఆయన ప్రశ్నించారు. మీ జల్సా కోసం ఇతరుల ప్రాణాలు తీస్తారా? మీ సరదా, జల్సా కోసం ఇతరుల ప్రాణాలను తీసే హక్కు మీకు ఎవరిచ్చారు? అని ప్రశ్నించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల సంభవించే నష్టాన్ని, దాని వెనుక ఉన్న సామాజిక బాధ్యతారాహిత్యాన్ని సజ్జనార్ ఎత్తి చూపారు.

**సమాజంలోని టెర్రరిస్టుల పట్ల అప్రమత్తంగా ఉండండి**

మద్యం సేవించి డ్రైవ్ చేసే వారిని సమాజంలో మన చుట్టే తిరిగే టెర్రరిస్టులు, మానవ బాంబులుగా అభివర్ణించిన సజ్జనార్ ప్రజలు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వారి కదలికలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనుమానం వచ్చిన వెంటనే డయల్ 100 కి గానీ, లేదా స్థానిక పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు. చూస్తూ చూస్తూ వాళ్ళను ఇలాగే వదిలేస్తే రోడ్డు మీదకు వచ్చి ఎంతో మందిని చంపేస్తారు. వారిని మాకెందుకులే అని వదిలేస్తే చాలా ప్రాణ నష్టం జరుగుతుంది కనుక ఇలాంటివి నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమో సజ్జనార్ స్పష్టం చేశారు.

**శుక్రవారం తెల్లవారుజామున విషాదం..**

శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో వీ కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. పల్సర్ బైకును ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగి బస్సులోని 19 మంది సజీవ దహనమైన విషయం తెలిసిందే. కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు-చెట్లమల్లాపురం మధ్యలో ఈ విషాదం చోటుచేసుకుంది. చనిపోయిన వారిలో 13 మంది యువతీ యువకులే ఉన్నారు. డీఎన్ఏ పరీక్షలు చేసిన అనంతరం మృతదేహాలను ఆయా కుటుంబాలకు అప్పగిస్తున్నారు.

## సీజే గవాయి పై జరిగిన దాడికి నిరసన గా చలో హైదరాబాద్ ఆత్మ గౌరవ మహా ప్రదర్శన ను విజయవంతం చేయండి , చిన్న సుబ్బారావు మాదిగ



తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 26: నర్సింహులపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ కొమిరె ఉపేందర్ మాదిగ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నేటికీ కుల వివక్షత కొనసాగుతుందనడానికి ప్రధాన సంఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజే గావాయిపై జరిగిన దాడినే ప్రధానంగా చూడాల్సిన అవసరం ఉంది, ఈరోజు దేశంలో ఉండబడిన దళితులకు రక్షణ లేకుండా పోయిందడానికి సిజేపై జరిగిన దాడే ప్రధాన అవసరంగా మనం చూడాల్సిన బాధ్యత ఉంది పౌరులు సమాజం మేధావి వర్గం మొత్తం కూడా ముక్తకంఠం తోటి సీజేపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాం, అందులో భాగంగానే గౌరవ శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో నవంబర్ ఒకటో తారీఖున దళితుల ఆత్మగౌర ర్యాలీని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి శ్రేణులు పాల్గొనాలి.. ఈ యొక్క కార్యక్రమంలోఎంఎస్పి మండల అధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగ, నర్సింహులపేట టౌన్ అధ్యక్షులు దూరు పరిశురాములు ,దూరు కుమార్. వెంకన్న. జిల్లా నాయకులు భిక్షపతి, కునల్. యకస్వామి. ధర్మారాపు భిక్షపతి, దూరు బాబు,దూరు మంగమ్మ, దూరు సోమయ్య,దూరు భిక్షపతి, పెదమాముల యాకయ్య, సోమక్క. తదితరులు పాల్గొన్నారు..

## శ్రీరంగపూర్ బీసీ సంక్షేమ సంఘం మండల కమిటి నియామకం

### అన్ని రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు





తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 26 జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు ఆధ్వర్యంలో శ్రీరంగపూర్ మండల కేంద్రములో బీసీ సంఘం ముఖ్య సమావేశం నిర్వహించి మండల కమిటీ నియామకం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం శ్రీరంగపూర్ మండల అధ్యక్షులుగా జి. విరాట్ మరియు జాతీయ బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడుగా హెచ్ కే రాజేష్ ను నియమించినట్టు జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మండల పరిధిలోని బీసీల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలని ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జరిగే భవిష్యత్ కార్యాచరణలో పాల్గొని బిసిల రిజర్వేషన్ల ప్రక్రియలో కీలకంగా పనిచేస్తూ బీసీ ప్రజానీకాన్ని చైతన్యం చెయ్యాలని కోరారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనీ ఆ వింధంగా ఆర్ కృష్ణయ్య గారు ఎల్లపుడూ పనిచేస్తూ వుంటారని అందరం కలిసి బీసీలను అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు, బీసీ నాయకులు జి. విరాట్, హెచ్ కే రాజేష్, విష్ణు, చరణ్ , శివ, రాము, శోభన్ బాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలికి అండగా నిలిచినా బాల్య మిత్రులు



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 26 పెబ్బేరు మండలంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో చదువుకున్న చిన్ననాటి స్నేహితురాలు %దీ%. సుమలత అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న %ూాజ% బ్యాచ్
(2006-07) వారి ఇంటికి వెళ్లి 56,100/- యాభై ఆరు వేయిల ఒక వంద రూపాయలను ఆర్థిక చేయూత నందించి మనోధైర్యాని ఇచ్చి స్నేహానికి అసలైన నిర్వచనం చాటి చెప్పారు.

## ఉద్యమాల ద్వారానే లంబాడాలు

# ఎస్టీ జాబితా నుండి తొలిగిస్తాం..

**లంబాడాలు తమ ఓటు బ్యాంకు ద్వారా ప్రభావితం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డుకుంటూ లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరడానికి ఉన్న అర్హతలను సుప్రీంకోర్టుకు వాస్తవ నివేదికలు సమర్పించకుండా, అడ్డుకున్నాయని, సుప్రీంకోర్టు ఇచ్చిన సమయం కూడా ముగిసిందని, కేంద్ర రాష్ట్రాలపై పెట్టుకున్న ఆశలు కూడా అడి ఆశలు అయ్యాయని, ఇక ఉన్నది ఒకే ఒక మార్గం అన్నారు. అది పోరాటాలు ఉద్యమాల ద్వారానే తప్ప మనకు ఇంకో అవకాశం లేదు అన్నారు. మేడరం జాతర తర్వాత లంబాడాలను ఎవ్వడు కాపాడ లేడు అని ఆదివాసీ జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ అన్నారు.. మహారాష్ట్ర చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి రావడానికి ఆదివాసీలే కారణం అని కేంద్ర ప్రభుత్వంలో 38 మంది ఎంపీలు ఆదివాసీలు అనేది ప్రధానమంత్రి మోడీ గుర్తుంచుకోవాలని అన్నారు**

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు కు నివేదికలు పంపిస్తారనుకున్న ఆశ అడి ఆశగానే మిగిలింది
- ఆదివాసి ప్రజాప్రతినిధుల్లారా కండ్లు తెరువండి, లేకుంటే భవిష్యత్ పరిణామాలకు బాధ్యత వహిస్తారు.కబర్దార్!మీ రాజకీయభవిష్యత్తు ప్రశ్నర్థకం కాక ముందే ఉద్యమంలో చేరండి
- జాతి ప్రత్యక్షంగా ఆదివాసీ ప్రజాప్రతినిధుల స్వార్ధ, సంకుచిత ప్రవర్తనను గమనిస్తుంది..జాగ్రత్త
- చత్తీస్గడ్ మహారాష్ట్ర ఒరిస్సా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి రావడానికి ఆదివాసీలు కాదా?
- బిజెపి ప్రభుత్వంలో 38 మంది ఆదివాసి ఎంపీలు ఉన్నారనేది ప్రధాని మోడీ తెలుసుకోవాలి
- ఆదివాసి9 తెగల సమన్వయకర్త ఆదివాసి జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ









**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 26:** ఆదివాసి నిరుద్యోగ కవాతు కు పోలీసులు అడ్డుకున్నప్పటికీ స్వల్ప తోపులాట జరిగినప్పటికీ కవాతు విజయవంతం అయ్యింది.. కవాతు అనంతరము జిల్లా కేంద్రంలోని ఆర్తీ గార్డెన్ లో కవాతు అనంతరం జరిగిన సభలో జిల్లా ఆదివాసీ జాక్ కన్వీనర్ దబ్బా సాయికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ... ఆదివాసీ ప్రజా ప్రతినిధుల్లారా జాతి ద్రోహులు గా మిగులుతున్నారు అన్నారు.
జిల్లా కేంద్రం లో బీజేపీ నేత ఒక్క ఏప సీతయ్య మాత్రమే ఉన్నాడా! మీరంతా గడ్డి పీకుతున్నారా అన్నారు, కనీసం జాతి జాతి అంతా భోజనం లేకుండా ఉద్యమాలు చేస్తుంటే దాక్కోవడం సిగ్గు సిగ్గు అన్నారు.. చట్టబద్ధత లేని లంబాడాలతో బెదిరి స్వప్రయోజనాలు చూసుకుంటున్నారు అని ఆరోపించారు.. మొత్తం, వాళ్ళు రాజకీయాల కాతీతంగా సుప్రీం కోర్టు నివేదికలు అడ్డుకుంటూ. ఉద్యమాలను అధికారాన్ని అడ్డుపెట్టుకొని అణిచివేయ చూస్తున్నారని సోయి తెచ్చుకొని ఉద్యమం లో కలిసి రావాలన్నారు.మొత్తం దేశంలో ఆర్థిక నేరాలు, దోపిడీ సైబర్ నేరాల్లో అడ్డంగా దొరికి పోతున్న లంబాడాలు మొత్తం సమాజానికి చేటుగా తయారు అయ్యారని అన్నారు గ్రూపు వన్ ఉద్యోగాల్లో 30 లో 28 లంబాడాలు తన్నుకు పోయారు ఒకటి మాత్రమే ఆదివాశీలకు ఒచ్చింది అన్నారు. జాతీయ కమిషన్ మెంబెర్ గా కొనసాగుతున్న హుస్సేన్ నాయక్ ఫేక్ సర్టిఫికెట్ తో అధికారం చలాఇస్తూ ఐఏఎస్ అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఆదివాసీ ఉద్యమం పైకి పోలీస్ లను ఉసికొల్పుతున్నాడని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.. త్వరలో హుస్సేన్ నాయక్ విద్యార్హతలు బట్టబయలు చేస్తామని అన్నారు.. మొదట ధర్మ యుద్దాన్ని భద్రాచలం లో సుమారు లక్ష మందితో చేశామని, మానుకోట గడ్డ ఆదివాసీల అడ్డాగా డిక్లరేషన్ చేశామని అన్నారు అశ్వరావ్ పేట లో సుమారు 10వేల మంది ఆదివాసీ మహిళ శక్తి ఆధ్వర్యం లో సభ పెట్టబోతున్నామని అన్నారు. ఆదిలాబాద్ లో 2లక్షల మందితో సభ జరుగబోతుంది అన్నారు మేడారం జాతరలో 5 రాష్ట్రాల 9తెగల ఆదివాసీ మహిళలు 5లక్షల తో చరిత్రక సభ జరుగుతుందని అన్నారు అంతిమంగా ఆదివాసీలు ఉద్యమాన్ని నమ్ముకున్నారని. పోరాడే వారసత్వం ధైర్యం ఉన్నది చేతుల్లో బాణం ఉంది గుండెల్లోకి గురి పెట్టే తెగువ ఉన్నది అన్నారు. పోతే నా ఉద్యోగం లేదా ఆదివాసీల పీడ తొలిగి 5వ షెడ్యూల్ లోని భూమి ఉద్యోగాలు, సకల సంపద నా జాతి భవిష్యత్ తరాలది అన్నారు, బీజేపీ నేత ఏప సీతయ్య మాట్లాడుతూ... ఆదివాసీలు తల వంచరు అన్నారు పోరాటం లో ప్రాణాలు ఇస్తారు తప్ప తల వంచరు అన్నారు. అసదివాసీలది పిట్ట స్వభావం, రామ చిలుక స్వభావం అన్నారు. రిటైర్డ్ డి ఎస్పీ కురుసం సీతారాములు మాట్లాడుతూ.. ఆదివాసీలది ఒకటే నినాదం అది చట్ట బద్ధత లేని లంబాడాలను జాబితా నుంచి తీసివేయడం అన్నారు ఈ కార్యక్రమంలో నాయక పోడ్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దల నాగేశ్వర్రావు, పొడుగు నరసయ్య వాసంభద్రయ్య సున్నం సతీష్ పులి శ్రీను జాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ (ఎన్ ఎస్ యు ఐ) పూర్వ నాయకుల ఆత్మీయ సమావేశం



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 26.హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ లో యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకుల పూర్వ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి తెలంగాణలోని అన్ని జిల్లాల గత సుమారు 30 35 సంవత్సరాలు నుండి యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ బలోపేతం కొరకు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ విజయాల కోసం పనిచేసిన మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ (ఎన్ ఎస్ యు ఐ) అధ్యక్షులు మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు యొక్క సన్నాహక సమావేశం హాజరై విజయవంతం చేసినారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రామచంద్రా నాయక్



తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 26: దాట్ల గ్రామానికి చెందిన సిరిశాల నాగలక్ష్మి సారయ్యల వివాహనికి దంతాలపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి గురుపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాట్ల మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కొడుకుగంటి హరికృష్ణ, దాట్ల గ్రామ యూత్ అధ్యక్షుడు చిట్యాల యాకాంబరం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాయిత శ్రీను, నరుకుటి రాములు, విశ్వనాథ్, తిరుపతి, సురేష్,సైదులు, మహేష్ అజయ్ సాయి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం



## కలిసి చదువుకున్న మిత్రునికి అండగా నిలిచిన స్నేహితులు





తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 26 పెబ్బేరు మండలంలోని తో మాలపల్లి గ్రామానికి చెందిన విష్ణు అనారోగ్యంతో రెండు నెలల కిందట మరణించడం జరిగింది తమ అందరితో చదువుకున్న మిత్రునికి ఎంతో కొంత అండగా నిలవాలని 58 వేల 500 రూపాయలు ఆర్థిక సహాయం చేసి అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది జరిగింది గతంలో కూడా ఇలా జరిగినప్పుడు సహాయం చేశాము ఇకముందు కూడా మన మిత్రులలో ఎవరికి ఆపద వచ్చినా మన వంతు సహాయం చేయాలని నిర్ణయించడం జరిగింది

కుటుంబ సభ్యులు సాయం అందించిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు అందుబాటులో ఉన్న మిత్రులు వెళ్లి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.... %+%,దస్తగిరి, మహేష్, శివనారాయణ, %ు%. గోవిందు, %ఎ%, ఖాజా బంగారు రవి, జి సురేష్, తిరుపతి, శివరాం, , %చీ%.ఆంజనేయులు, %దీ%.ఆంజనేయులు, మంగలి రఘు , శేఖర్, నాగరాజు, %జు%. పరశురాములు, కిషోర్ పాల్గొనడం జరిగింది

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గౌని బ్రదర్స్



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 26 పెబ్బైర్ మండలంలోని బీచుపల్లి దేవాలయంలో జరిగిన రాంపురం గ్రామానికి చెందిన నరహరి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గోని నూతన వధు వధువురాలను ఆశీర్వదించిన పెబ్బైర్ మండల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్ గౌని రామ్ రెడ్డి..ఈ కార్యక్రమ%శీ% లో సత్య రెడ్డి. హర్షవర్ధన్ రెడ్డి. గోకారి రాంపూర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ తదతురులు పాల్గొన్నారు ..

## రెడ్ క్రాస్ సొసైటీ వారిచే ఉచిత దంతవైద్య శిబిరం..



తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 26: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో సొసైటీ జిల్లా చైర్మన్ పివి ప్రసాద్ పర్యవేక్షణ లో మానుకోట జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ భాను నెహ్రూ నాయక్ రాష్ట్ర కమిటీ మెంబర్ రావుల రవి చంద్రారెడ్డి రామ సహాయం వెంకట్ రెడ్డి హౌసింగ్ బోర్డ్ కాలనీ అధ్యక్షులు కట్ల వెంకన్న కాలనీ కార్యదర్శి గార్లపాటి జైపాల్ కోశాధికారి బానోత్ ఖాసీం, కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ రాజ్ కుమార్ మాట్లాడుతూ దంతాలు ఆరోగ్యంగా ఉండడానికి కావలసిన ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు

## కొల్లు ఫౌండేషన్ ద్వారా రొమ్ము క్యాన్సర్ అవగాహన సదస్సు, భారీ ర్యాలీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు భూక్య సునీత.





తొలి సమయం, ఖమ్మంఅక్టోబర్, 26. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో. ఇండో అమెరికన్ బసవతారక. క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో రొమ్ము క్యాన్సర్. అవగాహన సదస్సు భారీ ర్యాలీలో పాల్గొని ప్రజలకు రొమ్ము క్యాన్సర్ గురించి అవగాహన విషయాలు తెలియజేసి ఇలాంటి లక్షణాలున్న వెంటనే వైద్యులను సంప్రదించాలని కొల్లు ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ప్రజలకి నిరుపేదలకి. అందించాలని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భూకే సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలు ఫౌండేషన్ అధినేత కల్పనా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు మండలంలోని ప్రముఖ వ్యాపారవేత్త బొమ్మనబోయిన రాజేందర్ కుటుంబ వివాహ వేడుకలో పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, పరస్పర ప్రేమాభిమానాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.వివాహం అనేది జీవితంలో అత్యంత పవిత్రమైన బంధం. ఈ కొత్త బంధంతో ఇద్దరు వ్యక్తులు మాత్రమే కాదు, రెండు కుటుంబాలు కూడా ఒకటవుతాయి. వధూవరులు పరస్పర అర్థం, నమ్మకం, ప్రేమతో జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలి అని సూచించారు.

వివాహ మహోత్సవానికి పలువురు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బంధువులు, స్నేహితులు మరియు అభిమానులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో, సాంప్రదాయ శైలిలో వైభవంగా నిర్వహించబడింది..

# సి.పి.ఐ(ఎం ఎల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మొక్కజొన్న రెట్ల గురించి రైతులకు - వ్యాపారస్థుల మధ్య చర్చలు.

**ఒక కింటా మొక్క జొన్న 1950=00 కి కొనుగోలు చేయాలనీ ఒప్పందం.**

**ఈ ధర మూడు రోజులు వరకు మాత్రమే.**

**మరల 30-10-2025 న వ్యాపారస్థులకు - రైతులకు చర్చలు ఉంటాయి.**

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 26.ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యుడు మధు, జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు,సహాయ కార్యదర్శి మోతిలాల్, ఐఎఫ్టియు నాయకుడు సారంగపాణి, పోచారం మాజీ సర్పంచ్ శ్రీను, బోయి తండా మాజీ సర్పంచ్ సంతు,పోలారం మాజీ సర్పంచ్ సొరట్, మాణిక్యారం మాజీ సర్పంచ్ మోకాళ్ళ క్రిష్ణ, ఏఐకేఎంఎస్ నాయకుడు సీతారాములు మూడు మాలు, జోగా క్రిష్ణ,మంగ్య, హర్జ్య, బిక్ష%శీ%, వేంపల్లి వెంకన్న, సామెల్, స్వామి, ఏఐటిఎఫ్ నాయకుడు మిట్టపల్లి నాగేశ్వరావు,సక్రా%శీ%, రవి, లక్ష్మ, నరసయ్య, పాపన్న,కాంగ్రెస్ నాయకుడు మంచ రమేష్, తరాచంద్, బి ఆర్ ఎస్ నాయకులు దేవుల, సుధాకర్, పి వై ఎల్ నాయకులు వీరేష్, బిక్ష%శీ%, సురేష్, శ్రీను, మరియు వ్యాపారస్థులు శ్రీ పొద్దుటూరి సురేష్, మోడెం వెంకన్న, గైగోళ్ళ శ్రీను, ప్రేమ్ కుమార్, చెన్నూరు క్రిష్ణ మరియు రైతు లు పాల్గొన్నారు.







## డిస్ట్రిక్ట్ లెవెల్ సైక్లింగ్ సెలక్షన్ ట్రైల్స్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్

**30వ సీనియర్, జూనియర్, సబ్ జూనియర్ నేషనల్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ డిసెంబర్ 2-6 వ తారీకు నిర్ణయం..**

తొలి సమయం, భద్రాద్రి కొత్త గూడెం అక్టోబర్ 24:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో ఈ రోజు సాయంత్రం 4:00 గం విద్యానగర్ బైపాస్ నందు సైక్లింగ్ సెలక్షన్ ట్రైల్స్ను మన స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు గారు జెండా ఊపి రేస్ ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి సైక్లింగ్ అసోసియేషన్ ప్రసిడెంట్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ వి వి జి క్రిష్ణ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా గ,చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పుట్ట శంకరయ్య వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యుగేందర్ రెడ్డి , వైస్ ప్రసిడెంట్ %జ%ఈసీ మెంబెర్ వై. వి. రావు సీనియర్ క్రీడాకారుడు ఎండీ బాబ్జి,కోచ్ లు పాల్గొనడం జరిగింది.



## ప్రభుత్వ నిషేధిత గంజాయి కేసు లో పిడి యాక్ట్ నమోదు

**ఇల్లందు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.**

తొలి సమయం, ఇల్లందు.అక్టోబర్, 26.నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి ,జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న సపావత్ వెంకన్న. అనే వ్యక్తిపై ఇల్లందు పోలీసులు పిడిఎఫ్ ను నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ సూచన మేర కు ఇల్లందు డిఎస్పి చంద్రభాను సలహాలతో, ఇల్లందు సి ఐ సురేష్ కాశిరాం తండా ,కేసముద్రం మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వెంకన్న పై పిడి యాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు. అలవాటుగా నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు వెంకన్న పై ఇల్లందు, భద్రాచలం ,మరియు హైదరాబాద్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేయడం జరిగింది. తనపై ఉన్న కేసులలో ఖమ్మం సబ్ జైల్లో ఉన్న నిందితుడి పై పీడీ యాక్ట్ ను అమలు చేస్తూ పోలీసు ఉన్నత అధికారులు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది, కాపీని అందుకున్న ఇల్లందు సిఐ సురేష్ నిందితుడుని చర్లపల్లి జైలుకి తరలించి అక్కడి అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు .ఇలాంటి నేరస్తుల వలన ఎంతోమంది యువత మత్తు కు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును




నాశనం చేసుకుంటున్నారని, అందుకే వీరిపై పిడి ఆక్ట్ ను నమోదు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ తెలిపారు. గంజాయి నిర్మూలన కొరకు జిల్లా పోలీస్ శాఖ తరపున చైతన్యం ,డ్రగ్స్ పై యుద్ధం . అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాలను అరికట్టడంతో పాటు, జిల్లా ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలవాటుగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి .వారిపై కూడా పీడీ యాక్ట్ ను నమోదు చేయనున్నామని తెలియజేశారు . నిందితుడు సపావత్ వెంకన్న పై పీడీ యాక్ట్ నమోదయ్యేలా కృషిచేసిన ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఇల్లందు సిఐ సురేష్ ,సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## భద్రాద్రి జిల్లాలో ఇసుక తోలకాల వద్ద ఉద్రిక్తత



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 26టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ సంపత్ నగర్ పాలవాగు వద్ద ఇసుక ట్రాక్టర్ల యజమానులు, స్థానికుల మధ్య వాగ్వాదంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. టేకులపల్లి మండల పరిధిలోని పలు పంచాయతీలకు చెందిన ట్రాక్టర్లు పాలవాగులో ఇసుకను తోడేందుకు చేరుకున్నాయి. కొన్ని రోజుల నుంచి ఇసుక ట్రాక్టర్లను గ్రామస్థులు, స్థానికులు రైతులు అడ్డుకుంటున్నారు. రెండు రోజులకు నుంచి పాలవాగు నుంచి ఇసుకను తోడుకునేందుకు వచ్చిన ట్రాక్టర్లను గ్రామస్థులు అడ్డుకున్నారు. దీంతో ట్రాక్టర్ల యజమానులకు, స్థానికులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వివాదం తారాస్థాయికి చేరడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ, తోపులాట జరిగింది. అనంతరం యజ మానులు, స్థానికులు బోడు పోలీసులను ఆశ్రయించగా ఇప్పటివరకు ఎటువంటి కేసు నమోదు కాలేదు.

## శతాబ్ది ఉత్సవాలకు భారీగా తరలిరండి



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 26. ఇల్లందు సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు నియోజకవర్గంలో భారీగా తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ అన్నారు. ఆదివారం ఇల్లందు మండలంలోని 21 ఏరియాలో గడప గడపకు సిపిఐ కార్యక్రమంలో ప్రచారాన్ని విస్తృతం చేసి, విరాళాల సేకర కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్ మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ పేద గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బంధం నాగయ్య, మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్, గుడిపల్లి భాస్కర్, మంచాల వెంకటేశ్వర్లు గుగులోత్ కృష్ణ, వడ్ల శీను,బసి పాక రవి, రాందాస్, తాండ్ర లక్ష్మీనారాయణ, ఆలెం రాఘవేంద్రరావు, ఉడుత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న రాష్ట్రానికి ప్రయోజనం లేదు-కోరం కనకయ్య.



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 26భద్రాద్రి జిల్లా ఇల్లందులో ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో ఇల్లందు పట్టణంలోని రెండవ వార్డులో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ ఓటు చోరీకి పాల్పడుతూ వస్తుందన్నారు. దేశంలో రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ పాలనతోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం లభిస్తుంది అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ఆలోచన చేస్తూ ఓటు వేయాల్సిన పరిస్థితి ఉందన్నారు

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీద ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 26పద్మశ్రీ ఐ.వి సుబ్బారావు రైతు నేస్తం 21 వ రైతు నేస్తం పురస్కారాలు 2025 సందర్భంగా, రైతు నేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటి రెండు ఉభయ రాష్ట్రాల నుండి "రైతుల విభాగంలో" డాక్టర్ టి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రకృతి వ్యవసాయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గాను, వైద్య వృత్తిలో ఉండి వ్యవసాయంపై మక్కువతో డాక్టర్స్ ఫార్మ్ అయ్యవరిపల్లె గ్రామం పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా,తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ దేశీ వరి వంగడాలు(నవార,బహురూపి,దేవకి) పండిస్తూ, అంతర పంటలుగామినుములు,సద్దలు,వేరుశనగ,కందులు,పెసర్లు, పండిస్తూ తోటి రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పిస్తున్నందుకు, హాస్పిటల్ కి వచ్చే పేషెంట్ లకు కూడా రసాయనాలు లేని ఆహారం గురించి అవగాహన కల్పిస్తున్నందుకు గాను ఈ అవార్డ్ ను ఇస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు, ఉత్తమ రైతు అవార్డు ను పూర్వ ఉపరాష్ట్రపతి గౌరవనీయులు శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు మరియు తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గారు, మరియు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొని పురస్కారం అందచేశారు

# మానుకోట లో అత్యంత ఉత్కంఠగా ఆదివాసీ నిరుద్యోగ కవాతు..

- లంబాడా ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారు.
- ఆదివాసీ ప్రజాప్రతినిధుల్లారా! మీ పదవులు, రాజకీయాలకోసం జాతికి ద్రోహానికి పాల్పడుతున్నారు

కబర్ధార్ అని హెచ్చరిక..

- జాతీయ ఎస్టీ కమిషన్ మెంబెర్ హుస్సేన్ నాయక్ విద్యార్వతలపై ఆసక్తికర ఆరోపణలు... త్వరలో మొత్తం బయటకు లాగుతాం అని హెచ్చరిక చేసిన ఆదివాసీ జాక్ చైర్మెన్
- మొత్తం సమాజం లో ఉన్న సకల వృత్తులకు ఇబ్బందిగా తయారైన లంబాడాలు అంటూ ఆరోపణలు..
- ఆదివాసి 9 తెగల సమన్వయకర్త ఆదివాసి

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ అక్టోబర్ 26:** నర్సంపేట బైపాస్ నుండి ఆదివాసీ నిరుద్యోగ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న కొమరం భీమ్ విగ్రహం వరకు సాగింది,ఆదివాసి జాక్ చైర్మన్ కొమరం విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.. అనంతరం ర్యాలీ కొనసాగిస్తూ స్వామి వివేకానంద విగ్రహం వద్ద పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. కాని పోలీసులు మరియు ర్యాలీ నిర్వాహకుల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. అత్యంత ఉత్కంఠ భరితంగా ర్యాలీ ని పోలీసులు అడ్డుకున్నప్పటికీ ర్యాలి కొనసాగడం గమనార్హం.ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు సమీపంలో ఉన్నటువంటి స్వామి వివేకానంద సెంటర్ లో మీడియా పాయింట్ వద్ద జాక్ చైర్మెన్ మాట్లాడుతూ.. లంబాడాలు ఎస్టీ జాబితాలో చేరడానికి ఉన్న ఆధారాలను పంపించాలని సుప్రీం కోర్టు కేంద్ర రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చిందిఅన్నారు లంబాడాలు ఎస్టీలు అనడానికి ఉన్న ఆదారాలు చూపెట్టి నిరూపించు కోవాలన్నారు. కాని ధర్మ యుద్ధం పేరిట ఆదివాసీలు ప్రజాస్వామికంగా చేస్తున్న ఉద్యమాన్ని అడ్డుకోవడానికి రెచ్చగొట్టి అబద్ధాలు సృష్టిస్తూ ఆదివాసీలుగా కొనసాగుతాం, అనుకుంటే పొరపాటు అన్నారు.. ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ గా కొనసాగుతున్న హుస్సేన్ నాయక్ విద్యార్వతలు ఏమిటో అందరికి తెలుసు అన్నారు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీస్ లను ఉసికొల్పుతూ, దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అన్నారు.త్వరలో అవన్నీ బహిర్గతం చేస్తామని, కుండ బద్దలు కొట్టారు.. ఆదివాసి ప్రజా ప్రతినిధులు రాజకీయ పదవుల కోసం జాతికి ద్రోహం చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మీరు ఎట్లా రాజకీయపదవుల్లో ఉంటారో చూస్తాం అని హెచ్చరిక చేసారు. లంబాడా ప్రజా ప్రతినిధులు రాజకియ పార్టీలకు అతీతంగా ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. అత్యంత ఉత్కంట భరితంగా, స్వల్ప పోలీస్ ల తోపులాట







జరిగి నప్పటికీ ఆదివాసీ నిరుద్యోగ ర్యాలీ స్టానికి రైల్వే స్టేషన్ నుండి సాగుతూ..పులే విగ్రహం వరకు సాగింది అక్కడి నుండి ధరణి హాస్పిటల్ నుండి ఆర్తి గార్డెన్ చేరుకుంది

## వనపర్తి లో జరిగే రాష్ట్ర 4 వ మహాసభ ను విజయవంతం చేయండి

**పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలి**

**విద్యాశాఖ మంత్రిని నియమించాలి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రధాన జె గణేష్.**


తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 26. (పి.డి.ఎస్.యూ) ఇల్లందు మండల కేంద్రంలోని ప్రభుత్వ పి ఎం హెచ్ హాస్టల్ నిర్వహించుకోవడం జరిగింది. పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి, తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపన కై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారన్నారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉందన్నారు. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నదని తెలిపారు. అందులో భాగంగా




భద్రాద్రి కొత్తగూడెం రాష్ట్ర నాలుగవ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో28 .29.30. తేదీలలో కార్యవర్గం నిర్వహించుకోబోతున్నదన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రినికేటాయించే పరిస్థితి కనబడటం లేదని, రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. గురుకులాలలో విష ఆహారం విద్యార్థులు మరణాలపాలవుతున్నారని, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. సమస్య ఉత్పన్నమైయినప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షించడం తప్ప పరిష్కరించిన పాపాన ఏ అధికారి, పాలకులు గాని లేరన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసిందని, విద్యారంగా అభివృద్ధిలో గిరిజన ప్రాంతం అయినా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంపదను తరలించుకోవడమే తప్ప ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనలోనే పాలకులు లేరన్నారు. రాష్ట్ర నాలుగవ మహాసభ జిల్లా విద్యార్థులు అదేవిధంగా మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి.భాను ప్రసాద్. ఎ.సాయికుమార్. బి. ప్రశాంత్. వి.అరవింద్. వి.మహేష్ నవీన్. కె. కార్తీక్.తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీద ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి

తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 26 పద్మశ్రీ ఐ.వి సుబ్బారావు రైతు నేస్తం 21 వ రైతు నేస్తం పురస్కారాలు 2025 సందర్భంగా, రైతు నేస్తం మరియు ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటి రెండు ఉభయ రాష్ట్రాల నుండి "రైతుల విభాగంలో" డాక్టర్ టి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రకృతి వ్యవసాయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గాను, వైద్య వృత్తిలో ఉండి వ్యవసాయంపై మక్కువతో డాక్టర్స్ ఫార్మ్ అయ్యవరిపల్లె గ్రామం పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా,తన స్వంత వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తూ దేశీ వరి



వంగడాలు(నవార,బహురూపి,దేవకి) పండిస్తూ, అంతర పంటలుగామినుములు,సద్దలు,వేరుశనగ,కందులు,పెసర్లు, పండిస్తూ తోటి రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పిస్తున్నందుకు, హాస్పిటల్ కి వచ్చే పేషెంట్ లకు కూడా రసాయనాలు లేని ఆహారం గురించి అవగాహన కల్పిస్తున్నందుకు గాను ఈ అవార్డ్ ను ఇస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు, ఉత్తమ రైతు అవార్డు ను పూర్వ ఉపరాష్ట్రపతి గౌరవనీయులు శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు మరియు తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గారు, మరియు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు పాల్గొని పురస్కారం అందచేశారు

దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!




## పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.







తొలి



సమయం, వనపర్తి, అక్టోబర్ 26వనపర్తి హిందూ గార్డెన్ లో స్నేహిత, ఉదయ్ కిరణ్ ల వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో ఉండాలని ఆశీర్వదించారు. చిన్న చింతకుంట లో సంతోష్ , అక్షిత ల వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు లకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో ఉండాలని ఆశీర్వదించారు. మహబూబ్ నగర్ లో హరీష్ కుమార్ రెడ్డి, నికిత ల వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు లకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి.





తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 26పాలమూరు యూనివర్సిటీలో ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... విద్య, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో శనివారం రాత్రి నిర్వహించిన "బీసీ ధూం ధాం" కార్యక్రమానికి పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమేష్ బాబు గార్లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

## కపిలవాయి దిలీప్ కుమార్ కార్నర్ మీటింగ్ ను జయప్రదం చేయండి : కట్ట సతీశ్






తొలిసమయం కొత్తగూడెం, అక్టోబర్ 26 : ఎన్నికల హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తు రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర మంగళవారం కొత్తగూడెం చేరుకోనున్నట్టు రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుడుతు స్థానిక సంస్థల్లో బిసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, నిరుద్యోగ భృతి బకాయిల చెల్లింపు, యువత రాజకీయంలోకి రావాలి తెలంగాణను ఏలుకోవాలనే లక్ష్యంతో రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర రేపు అనగా 28వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కర్నార్ మీటింగ్ ను విజయవంతం చేయాలని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ పిలుపునిచ్చారు.

## విద్యుత్ షాక్ తో 8 గేదెలు మృతి.

### రైతులను పరామర్శించి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 26వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం విద్యుత్తు షాక్ తో పూసల చెరువు దగ్గర 8 గేదెలు మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డి ల ఇంటికి వెళ్లి పరామర్శించారు. మద్దుల కొల్ల మల్లయ్య కు ఆర్థిక సాయం అందజేశారు. జరిగిన సంఘటన గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 25 గేదేలను మేపుకుంటూ వెళుతుండగా గేదెలు చెరువులో ఈతపడుతూ వస్తుండగా 17 గేదెలు ఒడ్డుకు చేరుకోగా 8 గేదెలు మాత్రం కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మరణించాయని తెలిపారు. చిన్నారెడ్డి చరవాణి తో విద్యుత్ అధికారులతో మాట్లాడి జరిగిన సంఘటన గురించి తెలిపి ఇకముందు నియోజకవర్గంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలనిసూచించారు. ఉన్నతాధికారులతో జరిగిన నష్టాన్ని చిన్నా రెడ్డి వివరించి పశువులకు ప్రత్యేక నిధులతో రైతులను ఆదుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని బాధిత రైతులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జయన్న తిరుమలాపురంగ్రామ కాంగ్రెస్ పార్టీ బొజ్జన్న యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవరెడ్డి, బాల్ ఈశ్వర్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కందికొండ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రామచంద్ర నాయిక్


తొలి సమయం కురవి అక్టోబర్ 26:
డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డా. రామచంద్ర నాయక్ త్వరలో జరగబోయే కందికొండ లక్ష్మీ నరసింహ స్వామి మహా జాతర ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ జాతరలో వేలాదిమంది భక్తులు పాల్గొననున్న నేపథ్యంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సదుపాయాలు సమగ్రంగా ఉండాలని ఆయన సంబంధిత శాఖాధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ సందర్భంగా జాతరలో భక్తుల సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. తాగునీరు, విద్యుత్, పారిశుధ్య, వైద్యసేవలు, రవాణా, పార్కింగ్ వంటి అన్ని సదుపాయాలు సమన్వయంతో సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి అని సూచించారు. ప్రతి సంవత్సరం జరిగే కందికొండ లక్ష్మీ నరసింహ స్వామి జాతర తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీక. భక్తుల భక్తి భావాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలి అని అన్నారు. జాతర ప్రాంతంలో రహదారి మరమ్మతులు, లైటింగ్, డ్రైనేజ్, నీటి సదుపాయాలు, తాత్కాలిక షెడ్లు వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.



కార్యక్రమంలో ఉన్నతాధికారులు, మండల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రామచంద్రా నాయక్

తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 26: దాట్ల గ్రామానికి చెందిన సిరిశాల నాగలక్ష్మి సారయ్యల వివాహనికి దంతాలపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి గురుపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాట్ల మాజీ ఎంపిటిసి కొమ్మినేని సతీష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కొడుకుగంటి హరికృష్ణ, దాట్ల గ్రామ యూత్ అధ్యక్షుడు చిట్యాల యాకాంబరం, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కాయిత శ్రీను, నరుకుటి రాములు, విశ్వనాధ్, తిరుపతి, సురేష్,సైదులు, మహేష్ అజయ్ సాయి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



## శిథిలాల కింద పేలని బాంబులు.. గాజాలో మరో టెన్షన్

మరిన్ని పేలని బాంబులు ఉన్నాయంటున్న నిపుణులు ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత గాజాలో ప్రస్తుతం శాంతి నెలకొంది. కాల్పుల మోతలు ఆగిపోయాయి. బాంబు దాడులు నిలిచిపోయాయి. యుద్ధ సమయంలో ప్రాణభయంతో వలస వెళ్లిపోయిన పాలస్తీనియన్లు గాజాకు తిరిగివస్తున్నారు. శిథిలాల కింద తమ గూడు వెతుక్కుంటున్నారు. కూలిపోయిన తమ కలల సౌధాలను చూసి నిట్టూర్పు విడుస్తున్నారు. శిథిలాలను తొలగించి గూడు ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, ఈ ప్రయత్నంలో ప్రాణాలు పోతాయేమోననే భయం వారిని వెంటాడుతోంది.

యుద్ధ సమయంలో ఇజ్రాయెల్ ప్రయోగించిన బాంబులలో కొన్ని పేలకుండా శిథిలాల కింద పడి ఉండటమే దీనికి కారణం. ఇటీవల ఇద్దరు చిన్నారులకు శిథిలాల కింద పేలని బాంబు లభించగా, దానిని ఆట వస్తువుగా భావించి ఆడుకున్నారు. ఈ క్రమంలో ఆ బాంబు పేలడంతో పిల్లలిద్దరూ గాయపడ్డారు. యుద్ధం మొదలైన దగ్గర ఇలా 52 మంది మరణించారని..మరో 267 మంది గాయడ్డారని యునైటెడ్ నేషన్స్ మైన్ యాక్షన్ సర్వీస్ లెక్కలు చెబుతున్నాయి. భవనాల శిథిలాల తొలగింపునకూ ఆటంకాలు తప్పడంలేదని గాజా ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101